## ఉత్తమ సేవలే ఉద్యోగులకు గుర్తింపునిస్తాయి

**విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు:** ఉత్తమ సేవలే ఉద్యోగులకు మంచి గుర్తింపునిస్తాయని సర్పంచ్ గూడ గిరిజ అన్నారు. గరుడభద్ర గ్రామ సచివా లయంలో గత ఐదేళ్లుగా సేవలందిస్తూ బదిలీపై వేరే సచివాలయాలకు వెళ్లిన పంచాయతీ కార్యదర్శి ఆర్.కల్యాణి,హార్టికల్చర్ అసిస్టెంట్ వై.అవినాష్, ఇంజీనీరింగ్ అసిస్టెంట్ ఐ.శ్రీకాంత్,డిజిటల్ అసిస్టెంట్ టి.సుభాష్,వి.ఆర్.ఓ. క్రాంతిలను సర్పంచ్ ఆధ్వర్యంలో సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉద్యోగులు బదిలీ అనేది ఉద్యోగ ధర్మంలో సహజమని అన్నారు. ఉద్యోగుల పనితీరు మాత్రం అక్కడ ప్రజల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి గూడ ఈశ్వర్‌రావు,ఆర్.శాంతమూర్తి, ఏ.దానేష్,కె. గణపతి,కె.మోహనరావు, సి.హెచ్. పాపారావు, ఎం.నారాయణరావు,జి. ధనరాజ్,ఏ.శ్రీహరి, పి.భీమారావు,సి.హెచ్. శేషగిరి,సి.హెచ్.ధనరాజ్, కె.శంకర్‌రావు, వి.డిల్లిరావ్, సంధాల. నెహెమ్యు,వై.సంతోష్, ఎస్.ఈశ్వరరావు,ఏ.అప్పారావు, కె.ఆదినా రాయణ లతో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీఎల్ జిల్లా కార్యదర్శిగా జీవన్

**విశాలాంధ్ర-మందస:** వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర డాక్టర్స్ విభాగం అధ్యక్షుడు డా.అప్పలరాజు సూచనలతో బెలమర జీవన్ ఎస్.సి సెల్ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌ను వైసిపి నాయకులు పూల మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.వై.యస్.ఆర్.ఉద్యాన యూనివర్సిటీ మాజీ బోర్డ్ మెంబెర్ బత్తిని లక్ష్మణ్, జిల్లా యువజన కార్యదర్శి మడియా రామకృష్ణ, పలాస నియోజకవర్గ యువజన అధ్యక్షుడు దున్న హరికృష్ణ ,దున్న బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కొత్తపల్లి విద్యార్థులు

**విశాలాంధ్ర-కోటబొమ్మాళి:** ఈనెల 11, 12 తేదీల్లో వమరవల్లి డైట్ లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ 2025 పోటీల్లో అత్యధిక విభాగాల్లో ప్రతిభ చూపి పలువురిని అబ్బురపరచి మూడు స్థానాల్లో అక్టోబర్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా పరిషత్ పాఠశాల కొత్తపల్లి విద్యార్థులు ఎంపిక అయ్యారు. వీరు దృశ్య కళ 3డి విభాగంలో 'సేవ్ గర్ల్ చైల్డ్ ' థీమ్ కి నవదీప్, సాంప్రదాయ కథ చెప్పే విభాగంలో 'సిగ్గు ఒగ్గు - జబ్బు తగ్గు' అనే ఒగ్గు కథ కు జ్ఞానశ్రీ, ప్రియాంక లు, థియేటర్ విభాగంలో 'బ్రహ్మ సమాజం'కు హేమని, సరిత, దివ్య,శ్రావణి లకు ప్రథమ స్థానం లో నిలిచి రాష్ట్ర పోటీలకు అర్హత సాధించారు. గ్రూపు 3డి దృశ్య కళలు లో గిరి, మణికంత లు ద్వితీయ స్థానం లో నిలిచారు. వీరికి డైట్ ప్రిన్సిపాల్ గౌరీ శంకర్, శ్రీకాకుళం డిప్యూటీ డీఈవో విజయ కుమారి లు బహుమతులు అందజేశారు.మొత్తం 12 విభాగాల్లో జిల్లాలో అత్యధికంగా 3 స్థానాలు ఒకే పాఠశాల పొందడం పై పిల్లలను మరియు గైడ్ టీచర్ షణ్ముఖ రావు ను సహ ఉపాధ్యాయులు డి. మల్లేశ్వర రావులను ప్రధానోపాధ్యాయురాలు శాంత కుమారి మరియు గ్రామస్తులు ప్రశంసించారు. కోటబొమ్మాళి మండలానికి ప్రస్తుతానికి ఇదే రికార్డు కావడం గమనార్హం.

## గొర్రె బంద ఉపాధి హామీ పనుల అక్రమాలపై సచివాలయంలో గ్రామ సభ

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం గొర్రె బంద గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనుల అక్రమాలపై శుక్రవారం ప్రత్యేక అధికారులతో దర్యాప్తు జరపగా శనివారం సచివాలయం ఆరుబయట గ్రామ సభ నిర్వహించారు సర్పంచ్ బొమ్మాలి రూప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామసభ ప్రత్యేక అధికారి ఎన్ ఆర్ జి ఎస్ ఏపీవో బి నారాయణరావు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు. ఎంపీటీసీ ప్రతినిధి పల్లి కృష్ణ, స్థానిక నేతలు, మాజీ సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.ఆరోపణనలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని అన్నారు.

## కొత్తమ్మ జాతరలో వీడియో పోటీలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిన కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి జాతర ఈ నెల 23 నుంచి 25 వరకు ఘనంగా జరగనుంది. ఈ జాతరలో ప్రత్యేక ఆకర్షణగా వీడియో పోటీలు నిర్వహించనున్నట్టు జిల్లా రెవెన్యూ అధికారి మారెళ్ళ వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారి వైభవం, చరిత్ర, గత ఉత్సవాల జ్ఞాపకాలు, అన్నివిషయాలను ప్రతిబింబించేలా 3 నుంచి 5 నిమిషాల నిడివి గల వీడియోలు రూపొందించాలి. వీటిని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ సాయి కుమార్ ఈమెయిల్‌కు (డీఎస్‌డీవో శ్రీకాకుళం ఎట్‌ది ఏపీఎస్ఎస్‌డీసీ డాట్ ఇన్) పంపాలని తెలిపారు. 16వ తేదీ లోపలే వీడియోలు పంపాలన్నారు.

**బహుమతులు...** ఉత్తమంగా ఎంపికైన వీడియోలకు వరుసగా రూ.5,000, రూ.3,000, రూ.2,000 నగదు బహుమతులు అందజేయనున్నారు. ఈ బహుమతులను వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు జాతర సందర్భంగా విజేతలకు అందజేస్తారు.

**జాతర ముఖ్యాంశాలు...** 23న ఉదయం 8-9 గంటలకు ఆలయం వద్ద కర్టెన్ రైజర్ ప్రోగ్రాం. 23, 24 తేదీల్లో జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో గ్రామీణ క్రీడలు. 24న మధ్యాహ్నం 3-5 వరకు కొత్తపేట జంక్షన్ నుంచి ఆలయం వరకు శోభాయాత్ర. 23-25 తేదీలల్లో సాయంత్రం 6-11 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు. 25న రాత్రి 7-9 వరకు క్రాకర్స్ షో. జాతర మూడురోజులూ ఎగ్జిబిషన్ స్టాల్స్ అలరించనున్నాయి. హెలికాప్టర్ రైడ్ ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. ప్రజలందరూ పాల్గొని జాతరను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు.

## మృతులు కుటుంబాలను పరామర్శించిన టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి

**విశాలాంధ్ర సంతబొమ్మాళి.** సంతబొమ్మాళి మండలం మరువాడ, మేఘవరం పంచాయతీలలో గల పలు మృతుల కుటుంబాలను పార్లమెం టరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నౌపడ సత్యనారాయణ శనివారం పరామర్శించారు. మండల మాజీ వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు, సురాడ ధన రాజు మాస్టారు, సూరాడ గురుమూర్తి కుటుం బాలను పరామర్శించారు. వారి కుటుంబాలను ఓదార్చారు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన తోపాటు మండల తెలుగు యువత జిల్లా ఉపధ్యక్షులు సూరాడ రాయుడు, సీనియర్ టీడీపీ కార్యకర్తలు, సింహాచలం, బాలరాజు, చెంచయ్య, దానరాజ్, టీడీపీ యువ నాయకులు సూరాడ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్స్ లు ఎస్.ధనుంజయ, డి. సీతయ్య, కూటమి నాయకులు ఉన్నారు.

## రేషన్ డీలర్లకు కొత్త డివైజర్లు

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి:రేషన్ డిపోల డీలర్లుకు కొత్త డివైజర్లును స్థానిక సివిల్ సప్లయ్ గొడౌన్ వద్ద సిఎస్‌డిటి కూర్మారావు అందజేశారు. నాలుగు మండలాలకు చెందిన 192 మందికి ఈ డివైజర్లు అందజేయనున్నట్లు తెలిపారు.

## ఆరు గ్రామాలకు ఆరవై టన్నుల యూరియా

విశాలాంధ్ర-సోంపేట:రానున్న సోమవారం మొదటి మూడు రోజుల్లో మండలంలోని ఆరు గ్రామాలకు 60 టన్నుల యూరియా సరఫరా చేయనున్నట్లు తహశీల్దార్ బి.అప్పలస్వామి, మండల వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి తెలిపారు. మామిడిపల్లి, తాళ్లభద్ర, గొల్లూరు, రుషికుడ్డ, ఎంజీపురం, కొర్లాం గ్రామాలకు అందజేస్తామని అన్నారు. ఆయా గ్రామాల్లో రైతులకుమార్కెటింగ్ ఏజెన్సీల ద్వారా, విఆర్‌ఓలు, వ్యవసాయ సహాయకుల ద్వారా ముందుగా స్లిప్‌లు అందించి ఆ మేరకు యూరియా అందజేస్తామని తెలిపారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు మొత్తం 180 టన్నుల యూరియా సోంపేట మండలానికి సరఫరా చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లేడు ద్రావణంతో బహుళ ప్రయోజనాలు

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: పంటల పరిరక్షణకు సేంద్రీయ పద్ధతిలో తయారు చేసిన జిల్లేడు ద్రావణం బహుళ ప్రయో జనకారి అని కంచిలి మండలం సేంద్రీయ వ్యవసాయ పథకం యాంకర్ శివానందం పేర్కొన్నారు. చిన్నకొజ్జిరియా పంచాయతీ చంద్రుపట్టుగ గ్రామంలో శని వారం రైతుల సమక్షంలో జిల్లేడు ద్రావణాన్ని తయారు చేశారు. 200 లీటర్ల నీటితో 20కిలోల జిల్లేడు ఆకులు ఉపయోగించి 10 లీటర్ల దేశీయ ఆవుల మూత్రాన్ని వినియోగించి ఈ ద్రావణం తయారు చేయాలని సూచించారు. ఎకరా పొలానికి వంద లీటర్ల నీటిలో పది లీటర్ల జిల్లేడు ద్రావణం కలిపి పిచికారి చేయా లన్నారు. దీని వలన పొటాష్ లోపాన్ని నియంత్రిస్తుందని, రసం పీల్చు పురుగులను నివారిస్తుందని పేర్కొన్నారు. పంట ఎదుగుదల బాగుంటుందని అన్నారు. మీనా తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సేవల్లో అంతా డొల్ల

## సోంపేట కేంద్రాన్ని పరిశీలించిన జనసేన ఇన్‌చార్జ్ రాజు

**విశాలాంధ్ర-సోంపేట:** కూటమి భాగస్వామి పార్టీ జనసేన ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరి రాజు శనివారం సోంపేట డయాలసిస్ కేంద్రంలో నిర్వహించిన పరిశీలనలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం, వైద్యుల బాధ్యతారాహిత్యం కిడ్నీ వ్యాధిగ్రస్తుల గోడు, డయాలసిస్ కేంద్రం చుట్టు నిలిచిపోయిన మురికినీరు తదితర పరిస్థితులు పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పేదవర్గాలకు చెందిన కిడ్నీ వ్యాధిగ్రస్తులకు స్వాంతన చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలో విరివిగా డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసి అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయించి రోగులకు సేవలందించాలన్న లక్ష్యంతో కృషి చేస్తోన్న ప్రభుత్వ ఆశయానికి ఇక్కడ తూట్లు పడుతున్నాయి. పెద్దసంఖ్యలో ప్రతిరోజు డయాలసిస్ కోసం వచ్చే రోగులకు తెలిసి తెలియని సిబ్బంది కొత్తగా శిక్షణ కోసం విధుల్లో చేరిన వారు అంతా తామై చేస్తోన్న వైద్యం పట్ల ప్రతి ఒక్కరు పెదవి విరుస్తున్నారు. డయాలసిస్ సందర్భంలో రోగికి అమర్చే పరికరాలు సరైన రీతిలో అమర్చక వారి శరీరాలు పూర్తిగా గాయాలమయమై మరో కొత్త సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. రోగులకు కనీసం ఒక విశ్రాంతి గది లేకపోవడం, డయాలసిస్ కేంద్రం చుట్టు రోజుల తరబడి వర్షపునీరు నిలిచిపోవడం, కేంద్రం వరకు రోడ్డు సౌకర్యం లేకపోవడం, పట్టణం నుంచి వచ్చిన నీరంతా ఇక్కడే నిలిచిపోవడం మొదలైన పరిస్థితులు రోగులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. డయాలసిస్ కేంద్రంలో అనేక నెలలుగా ముఖ్యమైన టెక్నీషియన్ లేకపోవడంతో వైద్యం తెలిసీ తెలియని సిబ్బంది తూతూ మంత్రపు పర్యవేక్షణలో అనేక మంది రోగులు తీవ్ర జ్వరంతోను, లో బీపీతోను మృతి చెందినట్లు రాజు వద్ద పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. డయాలసిస్ కేంద్రంలో బెడ్స్ కొరత ఒక సమస్య కాగా ఏసీ యంత్రాలు పని చేయకపోవడం రోగులకు తీవ్ర అసౌకర్యంగా మారింది. ఏసీ యంత్రం కేవలం సిబ్బంది వరకు మాత్రమే వినియోగించుకోవడం గమనార్హం. ఈ కేంద్రంలో ఆక్సిజన్ సౌకర్యం అంతంత మాత్రంగా ఉంటుంది. రోగులకు అమర్చే క్రిస్టల్స్ చాలా సందర్భాల్లో విఫలమవుతున్నట్లు రోగులు బావురమంటున్నారు. ఉన్న సిబ్బంది కూడా రోగుల పట్ల బాధ్యతారాహిత్యంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు రాజు వద్ద పలువురు ఫిర్యాదు చేశారు. రోగులకు వాష్ రూం కూడా ఇక్కడ లేకపోవడం తీవ్ర సమస్యగా ఉందని పలువురు ఆవేదన చెందారు.

**దాసరి రాజు తీవ్ర అసంతృప్తి:** సోంపేట డయాలసిస్ కేంద్రం తీరును ప్రత్యక్షంగా పరిశీలించిన దాసరి రాజు కేంద్రం తీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అడిగే నాథుడు ఇక్కడ లేకపోవడం, ఇన్‌చార్జ్ వైద్యులు పట్టించుకోకపోవడం, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడం, మొదలైన సమస్యలతో సోంపేట డయాలసిస్ కేంద్రం పూర్తిగా భ్రష్టు పట్టించారని దాసరి రాజు విలేకర్ల వద్ద వాపోయారు. ఈ పరిస్థితులపై ఎమ్మెల్యే అశోక్‌బాబు దృష్టికి తీసుకు వెళ్లి ఆయనతో కలిసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

## 15 నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-మందస: మందస సంస్థానాన్ని పాలించిన రాజులు ఆరాధ్య దైవమైన కిల్లమ్మ దేవత కు సంబంధించిన మూలవిరాట్ ను ఆదివారం రాత్రికి మందస రాజావారి కోట ప్రాంగణానికి ఈ దేవత ఆలయం అర్చకులు భక్తులు తీసుకువస్తున్నారు. పిడి మందస గ్రామంలో ఉన్న కిల్లమ్మ దేవత ఆలయం నుంచి ఈ మూలవిరాట్ ను మందస గ్రామానికి ఆదివారం రాత్రి తీసుకువస్తున్నారు. మందస గ్రామం పురవీధుల్లో ఈ మూలవిరాట్ ను అర్చకులు ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులో వందలాది మంది భక్తులు ప్రజలు పాల్గొంటారు. ఈ ప్రాంతంలో సాంప్రదాయ బద్ధంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం నుంచి మందసలో దసరా ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 16 రోజులు పాటు ఇక్కడ ఈ ఉత్సవాలు ఘనంగా రాజావారి కోట ప్రాంగణంలో జరుగుతాయి. ఈ దేవత మూలవిరాట్ ను మందస తీసుకు వస్తున్న సందర్భంగా పిడిమందస గ్రామంలో దసరా పండుగలు ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. మందస రాజావారి కోట ప్రాంగణంలో కిల్లమ్మ దేవత మూలవిరాట్ ను ప్రతిష్ఠించిన రోజు నుంచి 16 రోజులు పాటు భక్తులు వేలాదిమంది ఈ ఆలయాన్ని సందర్శిస్తారు మొక్కులు చెల్లించుకుంటారు

## వృద్ధునికి చేతి కర్రను ఉచితంగా అందజేసిన లయన్.డా.ఎం.కె.మిశ్రో

**విశాలాంధ్ర : ఎల్ఎన్‌పేట :** లక్ష్మీ నర్సు పేట గ్రామంలో లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్ దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు సక్షం జిల్లా కన్వీనర్ సామాజిక వేత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధి బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి పిపిఎవి మండల గౌరవ అధ్యక్షులు లయన్. డా. ఎం.కె.మిశ్రో గ్రామంలో గల నడికుప్పల అప్పారావు (90 సం వత్సరాలు )ను చేతి కర్రను ఉచితంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలుబి.రమాదేవిబీ ఉపాధ్యాయులుఎన్.రామరావుబీవి.లక్ష్మణరావుబీటి.ఉపేంద్రలు పాల్గొన్నారు

## లోక్ అదాలత్ లో 225 కేసులు రాజీ

విశాలాంధ్ర-పలాస: పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం మండల న్యాయ సేవా సంఘం, జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి అధ్యక్షతన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 225 కేసులు రాజీ కాబడి పరిష్కారం అయ్యాయని కోర్టు వర్గాలు తెలిపారు.అందులో క్రిమినల్ జరిమాన కేసులు 145 కాగా, సివిల్ దావాలు 6, క్రిమినల్ కేసులు 33, చెక్ బౌన్స్ కేసులు 7, మనోవర్తి కేసులు రెండు, గృహహింస కేసులు ఒకటి, ఎక్సైజ్ కేసులు 27, ప్రీ లిటిగేషన్ కేసులు నాలుగు కేసుల రాజీ కాబడి పరిష్కారం జరిగాయని, దీనికి సంబంధించి రాజీ పడిన నగదు 15,22,968 రూపాయలు కాగా, అపరాధ రుసుము సుమారు 2,88,900 రూపాయలు,ఎక్సైజ్ కేసులలో రూ. 1,61,968 వసూలు కాబడ్డాయని తెలిపారు.ఈ లోక్‌అదాలత్‌లో సభ్యులుగా న్యాయ వాదులు పి.రాజారత్నంనాయుడు,ఎన్.వి.రమణ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ అహ్మద్ (ఘని),ఉపాధ్యక్షులు బి.కామేశ్వరరావు పట్నాయక్,సీనియర్ న్యాయవాదులు టి.మురళీమోహన్,పి.లక్ష్మీనా రాయణ,కె. మన్మధరావు,కె.దేవరాజు, వి.రవికుమా ర్,బి.కాళిదాస్, జిఎం.ఎస్.అనిల్ రాజు,అంది రామక్రిష్ణ,కె.లోకేశ్వర రావు, డి.ఉషా రాణి,పి.చిట్టిబా బు,కాశీబుగ్గ డి.ఎస్ పి. వి.వెంకట అప్పారావు,కాశీబుగ్గ సిఐ. పి.సూర్య నారాయణ, రూరల్ సి.ఐ. తిరుప తిరావు,కా శీబుగ్గ, వజ్రపు కొత్తూరు ఎన్.ఐ.లు నరసింహమూర్తి,నిహార్,పలాస ఎక్సైజ్ సి.ఐ.శ్రీనివా సరావు,పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ని మర్యాద కలిసిన మహిళ పోలీసు స్టేషన్ ఎస్ఐ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వి. రామారావు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, ని మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళా పోలీసు స్టేషన్ కు సమస్యలు తో వచ్చే మహిళా ఫిర్యాదుదారులు పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి సత్వరమే న్యాయం చేకూర్చాలని ఇన్స్పెక్టర్ రామారావు నకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు.

## దేశ సమైక్యతకు హింధీ భాష ప్రతీక

విశాలాంధ్ర-కవిటి: బహుళ భాషల భారతదేశంలో అందరినీ ఏకతాటిపైకి తెచ్చిన జాతీయ సమైక్యతకు ప్రతీకగా హింధీ భాష నిలించిందని ప్రధానాచార్యులు ఎం.అనిల్ అన్నారు. ఈ మేరకు శనివారం కే.కొత్తూరులో గల భారతీయ విద్యా కేంద్రం వారి ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాలలో జాతీయ హింధీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు హింధీ అ ఆ అక్షరంలో చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, సుహాసిని, జ్యోతి, అంజలి, డిల్లీరావు, మాదికమ్మ, లక్ష్మి, రాజేశ్వరి, సరిత, కృష్ణకుమార్, ధర్మారావు,నిర్మల పాల్గొన్నారు.

## మృత్యుంజయశ్వర స్వామివారికి కిరణ స్పర్శ

**విశాలాంధ్ర-కవిటి:** కవిటి మండలం ముత్యాలపేట మృత్యుంజయశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ఆదిత్యుని కిరణ స్పర్శ కనువిందు చేసింది. శివలింగానికి కిరణ స్పర్శ తాకి అర్ధనారీశ్వరుడు ఆకారంలో ప్రకాశవంతంగా భక్తులకు కనువిందు చేసింది. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

## సజావుగా యూరియా పంపిణీ చేయాలి

### - వ్యవసాయాధికారి విజయ్ భాస్కర్

**విశాలాంధ్ర-రణస్థలం:** మండలం లో యూరియా డిస్ట్రిబ్యూషన్ ని మండలం వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ పరిశీలిం చారు..శనివారం..ప్రైవేట్ షాప్ లకు 45టన్నులు యూరియా రావడం జరిగిం ది. ..మన గ్రోమోర్ సెంటర్ జెఆర్ పురం, నాయుడు ఫర్టిలైజర్స్ రావాడ, శ్రీ శ్రీనివాస ఎంటర్ప్రిస్ -కోష్ట కి మొత్తం 45 టన్నులు యూరియా రావడం జరిగింది. ఈ యూరియా గౌరవ కలెక్టర్ గారు ఆదేశాలు మేరకు కూపన్లు ఆర్ఎస్‌కె పరిధిలో రైతులు కి ముందుగా ఇచ్చి ప్రైవేటు షాప్ దగ్గర రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో సరఫరా చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి వారు తెలియపరిచారు. రణస్థలం, రావాడ, సంచాం రైతులు కి వ్యవసాయ శాఖ ద్వారా కూపన్ లు ఇచ్చి, యూరియా ఈ రోజు నుండే కూపన్లు పొందిన రైతులు కు పంపిణీ చేయడం జరిగింది.ఈ అవకాశాన్ని వినియోగించుకొని అవసరం మేరకు తగిన మొతదులో యూరియా ని వేయాలని రైతు సోదరులకు కోరడం జరిగింది.

# ఎరువుల కొరతతో రైతుల గగ్గోలు

## మాజీ స్పీకర్ తమ్మినేని

**విశాలాంధ్ర-ఆమదాలవలస:** జిల్లాలో అగ్రికల్చరల్ అసిస్టెంట్లు కలెక్టర్ కార్యాలయం ఎదుట రాత్రి వేళల్లోనే ఆందోళన చేపట్టిన సంఘటనపై మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం తీవ్ర ఆవే దన వ్యక్తం చేశారు.శనివారం తన నివాసంలో మీడియాతో మాట్లాడు తూ రైతులకు కనీస అవసరమైన ఎరువులు సకాలంలో అందించలేని ప్రస్తుత కూటమి ప్రభుత్వం డొల్లతనమే బయటపడుతోందని ఆయన విమర్శించారు. సమస్యను ఉద్యోగుల భుజాలపై మోపడం అన్యాయమని తమ్మినేని పేర్కొన్నారు.రైతు సేవా కేంద్రాల్లో రాజకీయ జోక్యం పెరగడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహిళలు,గర్భిణులు, బాలింతల వరకు రాత్రివేళల్లో సమావేశాలకు హాజరు కావాల్సిన పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అగ్రికల్చరల్ అసిస్టెంట్ల ఆవేదనే చెబు తోందని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో ఎరువు ల సరఫరాలో ఎప్పుడూ ఇలాంటి సమస్యలు రాలేదని గుర్తు చేస్తూ కరోనా వంటి కష్టకాలంలో కూడా రైతులు ఎరువుల కోసం ఆందోళన చేయలేదని ఆయన పేర్కొన్నారు. రైతుల కన్నీరు పెట్టిన ప్రభుత్వాలు నిలదొక్కుకోలేవని హెచ్చరించిన తమ్మినేని, వెంటనే ఎరువుల కొరత నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 5కిలోల గంజాయితో ముగ్గురి అరెస్ట్



**విశాలాంధ్ర-ఇచ్ఛాపురం :** ఒడిశా నుండి ఆంధ్రా మీదుగా తమిళనాడుకు గంజాయి అక్రమ రవాణాను పట్టణ పోలీసులు పసిగట్టారు. స్థానిక రైలు నిలయం సమీపంలో ముగ్గురు అనుమానిత వ్యక్తులను గుర్తించి వారి నుండి 5కిలోల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. శనివారం స్థానికంగా పర్యటించి లోక్ అధాలత్ కేసుల పరిష్కారాలను పరిశీలించిన డిఎస్పీ వి. వెంకటప్పారావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. చిన్నంనాయుడు, సబ్ ఇన్‌స్పెక్టర్ ముకుందరావులతో కలిసి గంజాయి కేసు నిందితుల అరెస్టు వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు తమిళనాడు కొయంబత్తూర్, తిరుప్పూర్‌లకు చెందిన ముత్తు కుమార్, ఉదయ్‌కుమార్, ముత్తు రామలింగంలు అదే ప్రాంతానికి చెందిన పాండ్యరాజు వద్ద గంజాయి కొనేవారు. పాండ్యరాజు సూచనలతో వారు ఒడిశా మొహనా ప్రాంతానికి చెందిన కుమార్‌ను సంప్రదించి అతని వద్ద నుండి 5కిలోల గంజాయి కొనుగోలు చేసి తమిళనాడులో పాండ్యరాజుకు అందివ్వడానికి ఇచ్ఛాపురం వరకూ బస్సులో వచ్చి రైలు నిలయానికి వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేయాల్సివుందని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## అమెరికా బుక్ ఆఫ్ డిస్కవరీలో ఉద్దానం పాటలు

**విశాలాంధ్ర-పలాస:** సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో ఉద్దానం జానపద కళాకారులునార్త్ అమెరికా కల్చరల్ బుక్ ఆఫ్ డిస్కవరీ లో స్థానం సంపాదించారు. నార్త్ అమెరికా, బొలీవియా సిటీలో గల కల్చరల్ అంబాసిడర్ ప్రసన్నకుమార్ ప్రోత్సాహంతో, గురువారం రాత్రి 8 గంటలకు అంతర్జాల జూమ్ మాధ్యమంలో మల్లెన దేవరాజు అధ్యక్షత న వజ్రపు కొత్తూరు మండలం డోకులపాడులో సిక్కోలు జానపద సాహిత్య కళావేదికకు చెందిన ప్రముఖ జానపద గాయకులు వినోద్ కుత్తుం, బత్తిన శాంతారావు, పుక్కల్ల రాజేంద్ర, నక్క వాసు, స్వీయ రచన, గానం తో పలు జానపద గీతాలు కదు రమ్యంగా ఆలపించారు. ఈ సందర్భంగా అడుగంటిపోతున్న జానపద కళల పునర్జీవనలో సిక్కోలు జానపద కళావేదిక చేస్తున్న కృషిని ఆన్లైన్ వేదికగా పలువురు కొనియాడారు. సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక అధ్యక్షులు మామిడి కృష్ణారావు,మాజీ అధ్యక్షులు రాపాక ధనరాజు, గౌరవాధ్యక్షులు డాక్టర్ కుమార్ నాయక్, ఉపాధ్యక్షులు తామాడ ప్రదీప్, కార్యద ర్శి మామిడి గణపతి బృంద గానము లో కోరస్ అందించగా సోషల్ వర్కర్ హనుమంతు మురళి దొర పాల్గొన్నారు.కీబోర్డు టెక్కలి అశోక్ ,పాడ్ టెక్కలి బుజ్జి అందజేశారు.

## అభివృద్ధిని అడ్డుకుంటే సహించం

### - జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు

**విశాలాంధ్ర-ఆమదాలవలస:** ఆమదాలవలస నియోజకవర్గం అభివృద్ధికి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ సేవలను గుర్తించాల్సిన ప్రతిపక్షాలు విమర్శలు చేయటం తగదని అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు తోటరాములు ఒక ప్రకటనలో అన్నారు. వెన్నెల వలస దగ్గర 3200 మెగా వాట్ల సామర్థ్యం గల క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపడుతుంటే ఆదివాసీల ముసుగులో కొంతమంది ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయటం అభివృద్ధిని అడ్డు కోవడం తగదని అన్నారు. పవర్ ప్లాంట్ నిర్మాణం జరిగితే ఎటువంటి కాలుష్యము ఉండదని దీన్ని గిరిజన రైతులు గ్రహించాలని కోరారు. దీని ద్వారా స్థానికులకు ఉద్యోగ అవకాశాలతో పాటు ప్రత్యక్ష పరోక్ష ఉపాధి కల్పన జరుగు తుందని వివరించారు. సరుబుజ్జిలి ప్రాంతమంతా పట్టణంగా మారుతుందన్నారు. ప్రాంతం అభివృద్ధి కోసం వెన్నెల వలస పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు.

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే గౌతు శిరీష

**విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు:** మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. శుక్రవారం మంచి నీళ్లపేటలో మత్స్యకారులకు వలలు, ఆయిల్ ఇంజన్లు, ట్రాన్స్ పౌండర్‌లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి రాయితీతో 27మంది మత్స్యకారులకు ట్రాన్స్‌పౌండర్‌లు అందజేశా రు. 21 మంది మత్స్యకారులకు రూ. పదిహేడు లక్షల పదమూడు వేలు రాయితీతో వలలు ,ఇంజన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 నెలల కూటమి పాలనలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు జగన్ రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటు న్నారని బెదిరిస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి మత్స్యకారుల అభివృద్ధికి గాని తన సొంత గ్రామా నికి గానీ ఏమి మంచి చేయలేదన్నారు. వేటకెళ్ళే మత్స్యకారులందరికీ లైఫ్ జాకెట్లు అందజేస్తామని,వేట కెల్లిన సమయాల్లో వాటిని తప్పక ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుళ్ళ చిన్నా రావు,ఆకుల పాపా రావు, టిడిపి నాయకులు పీరుకట్ల విఠల్, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వర్ రావు, గోవింద పాపారావు, గాడి అఖిల్, మండల తెలుగు యువత అధ్యక్షుడు కొనారి కిరణ్ కుమార్,వంక రామారావు, నెయ్యిలా సూర్యనారాయణ మత్స్య శాఖ అధికారి ధర్మరాజ్ పాత్రో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మురళీకృష్ణ కుటుంబానికి డెత్ రిలీఫ్ ఫండ్ అందజేత

**విశాలాంధ్ర-మందస:** జిల్లా పోలీసు శాఖ, సాయుధ పోలీసు దళం ఎచ్చెర్లలో విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్.పి.సి 779 బెహరా.మురళీకృష్ణ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఈ నెల 8న మృతి చెందారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు శనివారం, మందస ఎస్ఐ కె.కృష్ణ ప్రసాద్, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు రోణంకి కృష్ణం నాయుడు ఆద్వర్యంలో ట్రెజరర్ కె. భుజంగరావు, కార్యవర్గ సభ్యులు నరసింగరావులు మందస కిల్లమ్మ వీధిలో నివాసం ఉంటున్న కానిస్టేబుల్ మురళీకృష్ణ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన భార్య మమతా రాణి బెహరాకు జిల్లా డెత్ రిలీఫ్ ఫం డ్ నుండి లక్ష రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు.

## ఉంగ రాము హత్య నేరస్తులను కఠినంగా శిక్షించాలి

### మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం.. పౌర హక్కుల సంఘం సభ్యులు డిమాండ్

**విశాలాంధ్ర-పలాస:** పలాస మండలం కేసుపురం గ్రామంలో ఇటీవల చిల్లంగి నెపంతో హత్యకు గురైన ఉంగ రాము హత్య నేరస్తులను కఠినంగా శిక్షించాలని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం, పౌర హ క్కుల సంఘం మరియు దేశభక్త ప్రజా తంత్ర ఉద్యమం కార్యకర్తలు డిమాండ్ చేశారు. శనివారం నిజ నిర్ధారణ కోసం ఉంగరాము ఇంటిని సందర్శించి హత్య జరిగిన సంఘటన వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో మానవుడు గ్రహాలను అన్వేషిస్తున్న తరుణంలో, కోటబొమ్మాళికి చెందిన ఒక దాసుడు చెప్పిన మాటలు విని ,92 సంవత్సరాల ఉంగ రాము ను, చేతబడి చేస్తున్నాడన్న నెపంతో అతి కిరాతకంగా హత్య చేయడం సభ్య సమాజం తలదించుకో వలసిన సంఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను ,దాసుడును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కూడా మూ నమ్మకాల నిర్మూలించడానికి కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు, ఈ కార్యక్రమంలో మూఢనమ్మకాలు నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షులు పిట్ట గీతారాణి, ఉపాధ్యక్షులు నగిరి. కరుణాకర్, జిల్లా కార్యదర్శి తుంగాన .సూర్యం, జి.భీమారావు, సి హెచ్. పద్మ లోచన, మౌళి, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్య క్షులు పత్తిరి దానేష్, ఉపాధ్యక్షులు సోమ నాదం, సభ్యులు వైకుంఠం, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం బాధ్యులు పులారి దుర్యోధన, పిట్ట జోగారావు, మా మిడి. గణపతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 147 కేసుల పరిష్కారం

**విశాలాంధ్ర-కోటబొమ్మాళి:** స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ సివిల్ జడ్జ్ కోర్టులో 13వ తేదీ శనివారం ఫుల్ అడిషనల్ చార్జి జూనియర్ సివిల్ జడ్జి ఎస్. వాణి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ అదాలత్‌లో ఏర్పాటు చేసిన బెంచ్ మొత్తం 147 కేసులను పరిష్కరించగా. వీటిలో సివిల్ 3, క్రిమినల్ 22, ఎక్సైజ్1, ప్లీ బార్గ యి నింగ్ ద్వారా 80, అడ్మిషన్ 39, మనోవర్తి 2 కేసులు ఉన్నాయి. ఈ కేసుల పరిష్కారం ద్వారా మొత్తం రూ. 57, 50,000 సెటిల్‌మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘఅధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా కల్చరల్ విభాగం సెక్రెటరీగా విజయ నియామకం

**విశాలాంధ్ర-ఆమదాలవలస:** వైసీపీ జిల్లా కల్చరల్ విభాగం సెక్రెటరీగా చింతు విజయ నియమితులైన సం దర్భంగా మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాంను శనివారం ఆమ దాలవలస ఆయన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసారు. చింతు విజయకు వైసీపీ అధిష్టానం జిల్లా కల్చరల్ వింగ్ సెక్రటరీగా నియమిం చింది. కావున మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ను దుశ్శాలువతో సత్కరించారు. చింతు విజయకి తమ్మినేని అభినందనలు తెలిపారు. అదేవిధంగా పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా పార్టీ కోసం కష్టపడాలని ఆయన కోరారు.

## లైన్మెన్ కుటుంబాన్ని పరామర్శించిన యువనేత కృష్ణ చైతన్య

**విశాలాంధ్ర-జలుమూరు:** మండలం పోగోదు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన జూనియర్ లైన్మెన్ మామిడి సురేష్ కుమార్ కుటుంబాన్ని శనివారం ఉదయం నరసన్నపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ యువనేత ధర్మాన కృష్ణ చైతన్య పరామర్శించారు ప్రమాదాలకుగల కారణాలు కుటుంబ సభ్యుల్ని అడిగి తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వంలో ఉద్యోగం పొందిన సురేష్ మృతి పట్ల చైతన్య తీవ్ర విచార వ్యక్తపరిచారు. అన్ని విధాలను మీ కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆయనతో పాటు మండల అధ్యక్షులు వాన గోపి, స్థానిక సర్పంచ్ దాము, మన్మథరావు, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, పలువురు నేతలు పాల్గొన్నారు.

## సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు ఐతమ్ విద్యార్థులు ఎంపిక

**విశాలాంధ్ర-టెక్కలి:** మండలంలోని స్థానిక ఐతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల జరిగిన ప్రాంగణ నియామకాలలో హైదరాబా ద్‌కు చెందిన ట్రైసోల్ గ్లోబల్ సర్వీస్ సాఫ్ట్‌వేర్ సంస్థకు 10మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ విద్యార్థులు ప్రస్తుతం నాల్గవ సంవత్సరం చదువుతున్న కంప్యూ టర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డేటా సైన్స్ విభాగాలకు చెందిన వారిని, ఎంపికైన వారికి సంస్థ వార్షిక వేతనం రూ.5 లక్షలు ఆఫర్ చేసినట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తోపాటు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ఎస్. శ్రీనివాస్ రావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డాక్టర్ ఎం. సంతోష్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## బోన్ మ్యారో డిప్రెషన్ వ్యాధి గ్రస్తునికి ఆర్థిక సహాయం

**విశాలాంధ్ర సంతబొమ్మాళి.** సంతబొమ్మాళి మండలం ఆకుల సతివానిపేట గ్రామానికి చెందిన ఇచ్ఛాపురం యోగి అనే యువకుడు బోన్ మ్యారో డిప్రెషన్ వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్నారు. వల్లేవలస కేంద్రంగా పనిచేస్తున్న మన బడి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రెడ్డి సూరిబాబు ఆధ్వర్యంలో, పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ యువకుడి తల్లికి అందజేశారు. గత కొంతకాలం నుంచి విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఈ యువకుడి కుటుంబ ఆర్థిక పరిస్థితులు వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. సమాచారం తెలుసుకున్న వెల్ఫేర్ అసోసియేషన్ బృందం ఈ సహాయాన్ని చేసినందుకుగాను కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ ప్రతినిధులు ఉన్నారు.

### ఇస్కఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా

## బడుమూరు వెంకట సూర్యనారాయణ రాజు, నాగభూషణరావు

**విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్:** భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గా బుడుమూరు వెంకట సూర్యనారాయణ రాజు, జి. వి. నాగభూషణరావు లు ఎన్నికయ్యారు. నగరంలోని ఒక కల్యాణ మండపం లో శనివారం జరిగిన జిల్లా మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల నర్సింహులు ఆధ్వర్యం లో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు గౌరవ అధ్యక్షులు గా బుడుమూరు శ్రీరామమూర్తి, గౌరవ సలహాదారులు గా గేదెల ఇందిరాప్రసాద్, కార్యదర్శి గా గురుగుబెల్లి రాజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు గా సీపాన రామారావు, టి. కామేశ్వరి, సనపల నారాయణ రావు, సాహుకారి నాగేశ్వర రావు, జిల్లా సహాయ కార్యదర్శి లుగా గేదెల లక్ష్మి, టి. తిరుపతి రావు, సాదు కామేశ్వరరావు, దిబ్బ ప్రసాదరావు, కోశాధికారి గా కె. భాస్కరరావు లను కార్యవర్గ సభ్యులు గా నాగేశ్వర ఈశ్వరరావు, చౌదరి సత్యనారాయణ, వద్దాది విజయకుమార్, కుంచి చిన్నారావు, టి. వి. రమణ, తంగి యర్రమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా లో ఇస్కఫ్ అభివృద్ధికి నూతన కార్యవర్గం పనిచేయాలని నర్సింహులు వారికి సూచించారు.

## ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వ చిన్నచూపు సరికాదు

### 12వ వేతన సవరణ అమలు కోరుతూ ఎస్టీయూ పోస్ట్ కార్డు ఉద్యమం

### ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణమూర్తి, జి.రమణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: కొత్తగా ఏర్పడ్డ కోటం ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిన్నర వతున్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో చిన్నచూపు చూస్తుందని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణమూర్తి, జి.రమణ లు అన్నారు. స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్‌లో శనివారం ఎస్టీయూ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్టీయూ నాయకులు అంతా 12వ వేతన సవరణ కమిటీ వేసి 30శాతం ఐఆర్ ప్రకటించి మెరుగైన పిఆర్సీ అమలు చేయాలని ముఖ్యమంత్రికి ఉత్తరాలు రాస్తూ పోస్ట్ కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రతీ ఐదేళ్లకు ఒకసారి వేతన సవరణ అమలు చేయడం అనేది ఎప్పుడూ ఆనవాయితీగా వస్తుందని, అలాంటిది 11వ వేతన సవరణ గడువు 2023 జూలై 1 నాటికి ముగిసిందని గత పి ఆర్ సి బకాయిలు ఇప్పటివరకూ అందలేదని, 11వ వేతన సవరణ గడువు ముగిసి మూడో సంవత్సరం నడుస్తున్నా ఇంతవరకూ 12వ వేతన సవరణ కమిటీ వేయలేదని, ఐఆర్ ప్రకటన చేయలేదని పెండింగ్ బకాయిల చెల్లింపుకు చర్యలు తీసుకోలేదని ఉద్యోగులు పట్ల కూటమి ప్రభుత్వ వైఖరి సరికాదన్నారు. ఉపాధ్యాయులం దరినీ ముఖ్యమంత్రి కి 12వ వేతన సవరణ అమలు చేయాలని లేఖలు రాయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 471 మంది ఎంటిఎస్ ఉపాధ్యాయులు దూర ప్రాంతాల్లో పనిచేస్తున్నారని కనీస ఇంటి అద్దె అలవెన్స్ ఉంటే కొంతమేర ప్రయోజనం ఉండేదని ఇంటి అద్దె అలవెన్స్ లేకుండా కౌన్సిలింగ్ పేరిట దూర ప్రాంతాల్లోని స్థానాలను కేటాయించారని వారికి 62 సంవత్సరాలు పదవీ విరమణ వయసు పెంపు, అలాగే కనీస ఇంటి అద్దె అలవెన్స్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి పి.రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాస రావు, గురువు శ్రీనివాసరావు, డీవీఎస్ పట్నాయక్,యస్ రామచంద్ర రావు, జి.తిరుమల రావు, ఎం. మురళీధర్ బి.ఇందిర మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## మెమో 57 ప్రకారం పాత పెన్షన్ పునరుద్ధరించాలి

**విశాలాంధ్ర - పోలాకి :** మేము 57 ప్రకారం పాత పెన్షన్ పునరుద్ధ రిం చాలని డీఎస్సీ 2003 ప్రారంభ వినతి పత్రం శనివారం మ బగాం పార్టీ కార్యాల యం లో నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తికి జిల్లా కన్వీనర్ కొత్తకోట శ్రీహరి తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే మాట్లా డుతూ న్యాయపరమైన మీ డిమాం డ్‌ను, ఈ కార్యక్ర మంలో ఈ జిల్లా కన్వీనర్ కొత్తకోట శ్రీహరి జిల్లా కో కన్వీనర్లు అట్టాడ తిరుమలేశ్వర్రావు, అంబటి లక్ష్మణ్, గురుగుబెల్లి భాస్కరరావు, అట్టాడ తిరు మ లేశ్వర్రావు, మానెం చిరంజీవి, పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి భావన మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో డాక్టర్ కణితి కుటుంబం

### క్యాన్సర్ మరియు కంటి ఆసుపత్రి నిర్మాణానికి అడుగులు

**విశాలాంధ్ర-పలాస:** దివంగత ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం పేరు తెలియని వారు ఈ ప్రాంతంలో ఉండరనే చెప్పాలి. ప్రజా వైద్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా, లైన్స్ క్లబ్ వ్యవస్థాపకునిగా, విద్య ప్రదాతగా ఈ ప్రాంతంలో ఆయన చేసిన సేవలు వెల కట్టలేనివి. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తన సొంత భూమిని మూడు ఎకరాలు, కోట్లాది రూపాయల భూములు భవనాలతో పలాసలో ఏర్పాటు చేసిన ప్రైవేట్ ఐటిఐ ను ప్రభుత్వ పనులు చేసిన దానశీలి. ఆయన మృతి చెందిన రెండేళ్లకు ఇటీవలే పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఆయన విగ్రహాన్ని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అవిష్కరించారు. కళాశాల విద్యార్థులకు మరింత సౌకర్యం కల్పించేందుకు శనివారం డాక్టర్ విశ్వనాథం కుమారుడు రాజేంద్ర, కుమార్తె శారదలు పలాస ప్రభుత్వ హైస్కూల్ పరిశీలించారు. ముందుగా తండ్రి విశ్వనాథం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిబ్బందితో కలిసి పాఠశాల మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో విద్యార్థుల కోసం 10 లక్షలు రూపాయల ఖర్చుతో వేసిన రూఫ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన ఫ్యాన్ లు ఏర్పాటు, ఆడిటోరియం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గతంలో తన తండ్రి డాక్టర్ కణితి విశ్వనాథం కళాశాల క్రీడామైదానం కోసం సుమారు 3 ఎకరాల 60 సెంటులు భూమి ఇవ్వటం జరిగిందని, అదే స్థలంలో సుమారు 5 కోట్లు రూపాయల ఖర్చు తో అందులో స్టేడియం నిర్మించేందుకు స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష ద్వారా ప్రభుత్వానికి అనుమతులు కోరామన్నారు. నెల రోజులలో నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలాగే పేద ప్రజలకు ఉచిత వైద్యం కోసం ఈ ప్రాంతంలో క్యాన్సర్ మరియు కంటి ఆసుపత్రులను నిర్మించేందుకు స్థలం కోసం ఎమ్మెల్యే శిరీష ద్వారా ప్రభుత్వానికి కోరామని స్థలం సేకరణ జరిగిన వెంటనే ఆసుపత్రుల నిర్మాణానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చెప్పారు.

## ఉద్దానం ప్రాజెక్ట్ ఫేజ్ 2 పనులకు ఎమ్మెల్యే గోవిందరావు

**విశాలాంధ్ర-హిరమండలం:** శనివారం హిరమండలంలోని శుభలయలో ఉద్దానం ప్రాజెక్టు పేజ్2 పనులు ను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిం దరావు ప్రారంభం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవిం దరావు మాట్లా డుతూ ప్రజలకు శుద్ధజలాల అందుబాటు కోసం ఈ ప్రాజెక్ట్ కీలకం అని ప్రతి గ్రామం - ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు చేరేలా ప్ర ణాళిక. ఉద్దానం ప్రాజెక్ట్ -ఫేజ్ 2 పనుల్లో భాగంగా ఇది ఒక ప్రధాన మైలు రాయి అభివృద్ధి, సంక్షేమం రెండింటికి సమన్వయం ఆరోగ్యకరమైన సమా జం, శుభ్రమైన నీటితోనే సాధ్యం అనే లక్ష్యంతో ఈ ప్లాంట్ ఏర్పాటవు తోందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు అన్నారు. ప్రజలకు తాగునీటి కొరత లేకుం డా నాణ్యమైన నీరు అందించడమే మా ప్రధాన ధ్యేయం. అభివృద్ధి అనేది కేవలం రోడ్లు, భవనాలు మాత్రమే కాదు - ప్రజల ఆరో గ్యం, సౌకర్యాలు కూడా ముఖ్యమని ఈ ప్రాజెక్ట్ ద్వారా నిరూపి స్తు న్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎం పీపీ ప్రతినిదితులుగు తిరుపతి రావు, హిరమం డలం పట్టణ టీడీపీ అధ్యక్షులు డా,, పోతు రాజు శ్రీధర్, శుభలయ ఆర్ అండ్ ఆర్ సర్పంచ్ లంక రోజా రాణి ఎంపీటీసీలు చింతాడ బుడ్డెమ్మ, తట్ల శంకర్ రావు, పీ అప్పన్న రెడ్డి, యాళ్ల నాగేశ్వర రావు పాల్గొన్నారు.

## వైసీపీలో విబేధాలు బట్టబయలు!

**విశాలాంధ్ర-సోంపేట:** సోంపేట పట్టణంలోని వైసీపీలో నేతలకు, కార్యకర్తలకు మధ్య ఏళ్ల తరబడి నెలకొన్న విబేధాలు పూర్తిగా బట్టబయలయ్యాయి. గత కొన్ని నెలలుగా పార్టీ నాయకుల ప్రమేయం లేకుండా పట్టణంలో పెద్దసంఖ్యలో కార్యకర్తలు ఏకమై ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల నిర్వహించిన దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి రోజున సోంపేటలో ఆయన విగ్రహానికి కార్యకర్తలంతా కలిసి ఒక సమయంలోను, నాయకులు, మండలంలోని గ్రామాల కార్యకర్తలంతా కలిసి మరో సమయంలోను విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి విబేధాలతో పూర్తిగా రచ్చకెక్కిన విషయం తెల్సిందే. అదే పరంపర కొనసాగిస్తూ ఆదివారం మధ్యాహ్నం పట్టణంలోని శైలజా కళ్యాణ మండపంలో కార్యకర్తలందరూ పెద్దసంఖ్యలో సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పట్టణ వైసీపీకి చెందిన నేతలు పొడుగు కామేష్, జక్కం రమేష్ విశాలాంధ్రతో మాట్లాడుతూ ఆదివారం నాటి సమావేశానికి కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు. గత కొన్నేళ్లుగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గం, అలాగే మండలానికి చెందిన పార్టీ నేతలు కార్యకర్తలను పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రతిసారి కార్యకర్తలను వాడుకోవడం, అవసరం తీరాక విస్మరించడం వైసీపీ నేతలకు రివాజుగా మారిందని అన్నారు. ఈ నాయకత్వాన్ని మార్చేంత వరకు ఈ నియోజకవర్గంలో వైసీపీ బాగు పడే ప్రసక్తి లేదని అన్నారు. నియోజకవర్గం అన్ని మండల్లాలోను, మున్సిపాలిటీలోను ఇదే విధమైన అసంతృప్తి కార్యకర్తల్లో ఉందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కష్టాలు ఎదుర్కొంటున్న వైసీపీ కార్యకర్తలకు భరోసా ఇచ్చే నాయకుడు నియోజకవర్గంలో ఒక్కడు కూడా లేకుండా పోయాడని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కావాలని, మంచి నాయకత్వం రావాలన్నదే తమ ఆశయమని అందుకోసమే కార్యకర్తలందరినీ ఒకతాటిపైకి తెచ్చి పార్టీ అధినాయకత్వం దృష్టికి నియోజకవర్గ పార్టీ సమస్యలు తీసుకు వెళ్తామని అన్నారు.

## లోక్‌అదాలత్‌లో పలు కేసులు రాజీ

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట కోర్టుల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పలు కేసులను రాజీ చేశారు. న్యాయమూర్తులు కె.శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండు బెంచ్‌లను ఏర్పాటు చేసి 24 క్రిమినల్ కేసులు, ఒక మనోవర్తి కేసు, 8 సివిల్ దావాలు, ఒక డివిసి, ఎస్‌టిపి, ఈపీ కేసులను, 28 ఎక్సైజ్ కేసులను పరిష్కరించారు. అడ్వకేట్లు జోగారావు, విజయ్‌కుమార్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రకాశరావును కలిసిన వైస్సార్సీపీ నాయకులు

**విశాలాంధ్ర-హిరమండలం:** మండలంలోని చవితి చీడి గ్రామ వాస్తవ్యులు బూర్లె గోవిందరావు తండ్రి ప్రకాశరావు గడిచిన నెల రోజులు నుండి కనిపించకపోవడంతో ఆయన కుటుంబాన్ని జిల్లా వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి అందవరం వెంకట్ సురేష్, మాజీ మండల వైసీపీ అధ్యక్షులు అల్లు శంకర్‌రావులు బుర్లే గోవిందరావు ఇంటికి శని వారం వెళ్లి సందర్శించారు. ఈ సందర్భంగా బుర్లే గోవిందరావు కష్ట సుఖాలు గూర్చి కొద్దిసేపు మాట్లాడారు. పోలీస్ స్టేషన్‌లో ప్రకాష్ రావు కనపడట లేదు అన్న పిర్యాదు చేసినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. ఏమి జరిగిందో తెలియడం లేదని గోవిందరావు ఏవి సురేష్ కు అల్లు శంకర్ రావు తో అన్నారు.

## పొటాష్ లోపానికి జిల్లేడు ద్రావణం వేయాలి

**విశాలాంధ్ర-కవిటి:** వరి పొలాల్లో ఇప్పుడు వున్న పొటాష్ లోపానికి జిల్లేడు ద్రావణం ఎంతో ఉపయోగపడుతుందన డిఎంఎంటి జాడు తులసయ్య అన్నారు. ఈ మేరకు గురువారం కవిటి మండలం సిలగాం పంచాయతీలో గల కొర్రాయి పుట్టుగ గ్రామంలో జిల్లేడు ద్రావణంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులంతా సామూహికంగా ఈ ద్రావణం వరిలో పిచికారీ చేస్తే పొటాష్ లోపం పోగొట్టవచ్చునని తెలిపారు. గ్రామంలో కొర్రాయి బైరమ్మ, గ్రామ రైతులతో జిల్లేడు ద్రావణం తయారీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తులసయ్య మాట్లాడుతూ 200 లీటర్లు జిల్లేడు ద్రావణం తయారీ చేయడం జరిగిందని మూడు రోజులు అయ్యాక 10 లీటర్లు జిల్లేడు ద్రావణంలో 100 లీటర్లు నీరు కలిపి పిచికారీ చేయడం వల్ల పోటాస్ లోపం, సూక్ష్మ పోషకాల లోపం, రసం పీల్చే పురుగు నివారణకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీ సంతోషి, జయ, మహిళ రైతులు పాల్గొన్నారు.

## హిందీ భాష భారతీయులు శ్వాస

విశాలాంధ్ర : ఎల్ఎన్‌పేట : ఎల్ఎన్‌పేట మండలం ఎంపీ యు పి కొవిలం పాఠశాలను హిందీ ఉపాధ్యాయ పెద్ద కోట వెంకట రావు ఆధ్వర్యంలో ఘనంగా హిందీ దివస్ ను శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి కె.చంద్రమౌళి మాట్లాడుతూ హిందీ భాష భారతీయుని శ్వాసగాను అభివర్ణించారు హిందీ భాషను అన్ని భాషల కంటే సులువైనదిగా ఆయన విద్యార్థులకు తెలియజేశారు హిందీ సంస్కృతం నుండి పుట్టిందని అనేక పదాలు హిందీ తెలుగులో సమానంగా ఉంటాయి అందుకు తమ మాతృభాషను క్షుణ్ణంగా నేర్చుకుంటే మిగిలిన భాషలను అత్యంత సులువుగా నేర్చుకోవచ్చని విద్యార్థులకు పిలుపునిచ్చారు భారతదేశంలో 80% ఉంది ప్రజలు హిందీని మాట్లాడుతారని అందుకే భారత ప్రభుత్వం దేనిని జాతీయ భాషగా గుర్తింపు ఇచ్చారని తెలియజేశారు విద్యార్థులు హిందీ భాషలో మౌఖిక కేలు వక్రత్వము పోటీలు పరిశీలించి విజేతలకు బహుమతులు అందజేశారు అనంతరం హిందీ గీతాలకు విద్యార్థులు నృత్యం ప్రదర్శన తిలకించి అభినందించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూల గజపతి రావు పెద్దకోట శ్రీనివాసరావు పెద్ద కోట వెంకట్రావు డి వెంకట్ లక్ష్మి సి ఆర్ పి అచ్యుతరావు, విశ్వేశ్వర రావు పాల్గొన్నారు